నేటి దినపత్రిక **సూర్య**

ఉత్తరాంధ్ర

మంగళవారం 28-11-2023 పేజీలు 7

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం




## సింహాచలం వరాహ పుష్కరిణి వద్ద తొలిసారిగా కార్తీక పౌర్ణమి హారతులు

**ప్రారంభించిన శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి**



విశాఖపట్నం, నవంబర్27, మేజర్‌న్యూస్ :సింహాచలంలో ఇకపై ప్రతీ ఏటా కార్తీక పౌర్ణమి రోజున హారతి ఇవ్వాలని సింహాచలం దేవస్థానం నిర్ణయించింది. సోమవారం సాయంత్రం సింహాచలం వరాహ పుష్కరిణి వద్ద తొలిసారిగా కార్తీక పౌర్ణమి హారతులను విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామివారు ప్రారంభించారు. భారీ ఎత్తున హాజరైన భక్తుల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. ఇకపై ఏటా కార్తీక పౌర్ణమి రోజున హారతులు ఇవ్వాలన్న దేవస్థానం నిర్ణయంపై భక్తుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతునన్నాయి. దేవస్థానం ఈఓ శ్రీనివాస మూర్తి, పాలక వర్గ సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జూ పార్క్‌లో విషాద సంఘటన

**అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై ఎలుగుబంటి దాడి-యువకుడు మృతి**



విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్ :ఎలుగు బంటి ఓ వ్యక్తిపై దాడి చేసి ఓ వ్యక్తిని పొట్టన పెట్టుకుంది. ఈ హృదయ విదారకర సంఘటన విశాఖపట్నం ఇందిరా గాంధీ జులాజికల్ పార్కు(జూ పార్క్) లో సోమవారం చోటుచేసుకుంది. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్న నగేష్ అనే యువకుడు రోజూ మాదిరిగానే సోమవారం ఉదయం జూ పార్క్ పరిసరాల్లో శుభ్ర పరుస్తుండగా ఎలుగుబంటి అతనిపై ఒక్క సారిగా దాడి చేసింది. ఎలుగుబంటి బోనుకు దగ్గరలో శుభ్రం చేస్తుండగా ఈ సంఘటన జరిగింది. ఎలుగుబంటి బోను నుండి బయటకు వచ్చి జూలో సందర్శకులు చూస్తుండగానే ఆ యువకుడిపై దాడి చేసింది. ఈ హఠాత్పరిణామంతో సందర్శకులు మిగతా 2లో

# 'వాసుపల్లి' హ్యాట్రిక్ కొట్టేనా?

**ఆయనకు అన్ని వైపుల నుంచీ బాణాలు**

**అయినా.. ఆ బాణాలకు చిక్కకుండా ఆయన నైజం ఆయనిదే!**

**బస్సు యాత్ర విజయవంతంపై సీఎం జగన్‌కు నివేదిక**

**అయినా.. వాసుపల్లిని కార్నర్ చేసే విధంగా పావులు కదుపుతున్న సీతంరాజు**

**నా సేవలే నన్ను గెలిపిస్తాయంటున్న ఎమ్మెల్యే వాసుపల్లి**



(పి.ఎ.రావు)

సూర్య బ్యూరో – విశాఖపట్నం

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కు ఈ ఎన్నికల్లో వైసీపీ నుంచి సీటు దక్కేనా? ఇప్పుడు దక్షిణ నియోజకవర్గంలో అందరి మదిలో మెలిచే ప్రశ్న ఇదే. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ముచ్చటగా మూడోసారీ గెలిచి హ్యాట్రిక్ కొడదామనుకుంటున్న ఎమ్మెల్యే వాసుపల్లి జైత్రయాత్రకు అన్ని వైపుల నుంచీ బాణాలు గుచ్చుకుంటున్నాయి. విశాఖలో మత్స్యకార వర్గానికి చెందిన వాసుపల్లి తన అకాడమీ ద్వారా మంచి పేరే తెచ్చుకున్నారు. ఆ తర్వాత డబ్బు సంపాదించి రాజకీయాల్లోకి దిగారు. టీడీపీ నుంచి రెండు సార్లు గెలిచి, ఇటీవలే ఆయన వైసీపీకి మద్దతు పలికారు. దీంతో ఆయన టీడీపీయా..వైసీపీయా అంటూ సెటైర్లు మొదలయ్యాయి. అంతేనా సోషల్ మీడియాలో ఆయనపై వస్తున్న కామెంట్లు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు ఆయన పని ఆయన చేసుకు పోతున్నా ఈ సారి వైసీపీ నుంచి టిక్కెట్ వచ్చేస్తుందా అన్నది ఆయన వ్యతిరేకవర్గంలో వున్న సందేహం. విశాఖ దక్షిణ వైసీపీలో ఎవరికి వారే ఎమ్మెల్యేగా వైసీపీ కార్యకర్తలు ప్రచారం చేసుకుంటున్నారు. గ్రూపు తగాదాలు ఉండనే ఉన్నాయి. వాసుపల్లికి ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లతో పాటు ఒక ఇండిపెండింట్ కార్పొరేటర్ మాత్రం సహకరించడం లేదు. మొన్నటికి మొన్న టౌన్ కొత్తరోడ్డు వద్ద వైసీపీ సామాజిక, సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తే స్వతంత్ర్య కార్పొరేటర్‌గా గెలుపొంది.. వైసీపీకి మద్దతిస్తున్న 39వ వార్డు కార్పొరేటర్ మినహా అందరూ కూడా పాల్గొనడం విశేషం. సభ విజయవంతంగా ముగిసినా ప్రతిపక్షాలు, వాసుపల్లి వ్యతిరేక వర్గాలూ మాత్రం ఖాళీ కుర్చీల్ని చూపించి వాసుపల్లి బస్సు యాత్ర తుస్సే అంటూ ప్రచారం చేసుకున్నాయి. .

**పావులు కదుపుతున్న 'సీతంరాజు'..**

వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయిన బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఈ ప్రాంతంలో పావులు కదుపుతున్నారు. వైసీపీని తొలినుంచీ విశాఖలో కాపాడుకుంటూ వస్తున్న నేతల్లో ఒకరైన ఆయన ఎందుకనో విశాఖ దక్షిణంపై ఆశ పడుతున్నారు. తనకున్న అస్త్రాలన్నింటినీ ఉపయోగించుకుని ఇతరు సీనియర్ నేతలతో కలిసి తిరుగుతున్నారు. దీంతో వాసుపల్లికి టిక్కెట్ ఇస్తే దక్షిణంలో ఈ సారి వైసీపీ ఓడిపోవడం గ్యారెంటీ అనే నినాదాన్ని ఆయన బలంగా తీసుకు వెళ్తున్నారు. అయితే.. బస్సు యాత్ర అనేది కనివిని ఎరగని రీతిలో విజయవంతం అయిందనేది ఆయనే ప్రత్యక్ష సాక్షి కూడా... ఆ సభ విజయవంతాన్ని చూసి వాసుపల్లికి ఇంత జనాదారణ వుందా? అనే ప్రశ్న ఆయనలో ఉత్పన్నమైందనేది సుధాకర్ వ్యతిరేక వర్గం యోచన. కాగా.. ఎన్నికల్లో తానే ఎమ్మెల్యే అభ్యర్థి అని చెప్పుకొంటూ సీతంరాజు అనేక సేవా కార్యక్రమాలు తలపెడుతూ వస్తున్నారు. తాజాగా ఆయన ఉత్తరాంధ్రా వైసీపీ పెద్ద వైవీ సుబ్బారెడ్డిని కలుసుకుని తన గోడంతా వెల్లబోసుకున్నట్టు తెలిసింది. ఇదిలా ఉంటే వాసుపల్లి అటా ఇటా అంటూ ఇటీవల పలు చోట్ల పోస్టర్లు వెలిశాయి. ఆ పోస్టర్ల ఎవరు అంటింప చేశారు? దీని వెనుక

# రజకులలకు వైసీపీ చేసింది శూన్యం...!

**రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ**




విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్ : రజకులకు వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమని రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ అన్నారు సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకులకు న్యాయం చేసింది టిడిపి మాత్రమేనని అన్నారు. వైసీపీ అధికారం లోకి వచ్చిన దగ్గర నుంచి ఈరోజు వరకు ఆ ప్రభుత్వం రజకులకు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎప్పుడైనా సమీక్ష చేసారా అని ప్రశ్నించారు. రజకులపై అనేక దాడులు జరిగితే తీసుకున్న చర్యలు ఏమున్నాయన్నారు. రాష్ట్ర బిసి మంత్రి మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా తొంబై శాతం రజకులు తెలుగుదేశం పార్టీ కి మద్దతు పలుకుతున్నారని చెప్పారు. విశాఖపట్నం పార్లమెంట్ రజక సాధికారిక కమిటీ కన్వీనర్ పాలమూరి గురునాధరావు మాట్లాడుతూ రజక కార్పొరేషన్ కి చైర్మన్ పాలకవర్గ సభ్యులను నియమించి వారికి కనీసం కూర్చునేందుకు కుర్చీ కూడా ఏర్పాటు చేయకుండా అపహాస్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులకి ఏవో చేసామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం లెక్కలు చూపించగలదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం రజక యూత్ కన్వీనర్ చీపురుపల్లి సత్య స్వరూప్ రాష్ట్ర రజక సాధికారిక కమిటీ మెంబర్ రుంకాన నూకరాజు, రజక నాయకులు గంట్రెడ్డి వెంకటరమణ, యల్లంకి కృష్ణ సాగరపు రమేష తదితరులు పాల్గొన్నారు

# సంతృప్తి స్థాయిలో, సత్వరం పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**



శ్రీకాకుళం,నవంబర్27(మేజర్‌న్యూస్):ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, అధికారులను ఆదేశించారు, అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ, వివిధ సమస్యల పై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న స్పందన వినతుల స్వీకరణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఉప కలెక్టర్ జయదేవి, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 182 అర్జీలు వచ్చాయి.కలెక్టర్ మాట్లాడితూ అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలుతో ఉండాలన్నారు. వివిధ శాఖలలో అర్జీలపై ఆరా మిగతా 2లో

## జగనన్నకు చెబుదాం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ఆదేశం**



**పార్వతీపురం,నవంబర్27,మేజర్‌న్యూస్:** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా వ్యయ ప్రయాసలు కోర్చి తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్న ఆశతో అర్జీదారులు వస్తారని వారి వారి సమస్యల పరిష్కారం దిశగా అధికారులు చర్యలు చేపట్టి సంతృప్తికర పరిస్థితి కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు అధికారులను ఆదేశించారు. సోమవారం త్రీవన్స్ లో పలు వ్యక్తిగత సామాజిక వ్యవస్థీకృత పరంగా వినతులు రాగా సంబంధిత శాఖలకు పరిష్కారం నిమిత్తం ఆదేశించడం జరిగింది. సోమవారం నాడు దాదాపుగా 138 వినతలు వచ్చాయి. ముఖ్యంగా గుమ్మలక్ష్మీపురం మండలం బి ఆమిటి గ్రామాల్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన అంగన్వాడి గ్రామ సచివాలయ భవనాల నిర్మాణం పూర్తి చేసి వాటి ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విన్నతించారు. గరుగుబిల్లి మండలం గదవలస గ్రామానికి సమీపంలో అచ్చం స్టోన్ క్రషర్ హిస్టారీతిన మిషన్ ఆడుతుండడం మూలంగా దుమ్ము ధూళి గడపవలస గ్రామానికి చుట్టుముట్టి కుటుంబాల ఆరోగ్య పరిస్థితిపై దెబ్బతీస్తున్నాయని వాతావరణ కాలుష్యం దుమ్ము మూలంగా ఊపిరితిత్తుల వ్యాధులు క్యాన్సర్ వ్యాధులు చర్మవ్యాధులు తదితర దీర్ఘకాలిక రోగాల బారిన గిరిజనులు పడి కుటుంబాలు అస్తవ్యస్తమవుతున్నాయని అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోతుందని ఇప్పటికైనా శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టి గిరిజన ఆరోగ్యాన్ని కాపాడాలని విన్నవించారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా రెగ్యులర్ ఉద్యోగిని నియమించి గిరిజన విద్య గాడిలో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పి రంజిత్ కుమార్ విన్నతించారు.పార్వతీపురం మండలం సంగం వలస గ్రామంలో కూరాకుల వీధిలో ఉన్న తాగునీటి బోర్లు మూలకు చేరిన మూలంగా నీటి కష్టాలు మొదలయ్యాయని అలాగే కాలువల్లో పూడికలు తీయకపోవడం మూలంగా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి కాలనీవాసులు జ్వరాల బారిన పడుతున్నారని తక్షణ చర్యలు చేపట్టాలని వినిపించారు. కొమరాడ మిగతా 2లో

# యువ ఓటర్ల చేర్పింపుల్లో జిల్లా భేష్

**ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంపై దృష్టిపెట్టాలి-ఓటర్ల జాబితా పరిశీలకులు శ్యామలరావు-జిల్లాలో సవరణ ప్రక్రియపై సంతృప్తి**




**విజయనగరంబ్యూరో, నవంబరు 27, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లా పరిశీలకులు, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా జిల్లాలో యువ ఓటర్లపై దృష్టిపెట్టి, అధిక సంఖ్యలో చేర్పించడం పట్ల ఆయన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. జిల్లాలో ఆయన సోమవారం పర్యటించారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో భేటీ అయి, వివిధ పార్టీల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఓటర్ల ఓటర్ల నమోదుపై కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డుపై సంతకాలు చేశారు జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ముందుగా వివరించారు. అనంతరం జాబితా పరిశీలకులు శ్యామలరావు మాట్లాడుతూ, జిల్లాలో 18, 19 సంవత్సరాల వయసు గల యువ ఓటర్లను అధిక సంఖ్యలో చేర్పించడం అభినందనీయమని అన్నారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన తదతర పథకాల లబ్దిదారుల జాబితాలను పరిశీలించి, 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటుహక్కు కల్పించాలని సూచించారు. శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా నమోదు కార్యక్రమంపై దృష్టి పెట్టి, దీనికి విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. అన్ని రకాల ఫారాలను పోలింగ్ కేంద్రాలవద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వచ్చిన ధరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలు ఇస్తున్న నివేదికలు ఖచ్చితంగా, నాణ్యతాయుతంగా ఉండాలని ఆదేశించారు. ఇపి రేషియో ఎక్కువ ఉన్నచోట మరింత జాగ్రత్తగా పరిశీలన జరగాలన్నారు.ఖచ్చితమైన జాబితా తయారు చేస్తాం జిల్లాలో ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని శ్యామలరావు అన్నారు. అత్యంత పారదర్శకంగా, పకడ్బంధీగా జాబితాలను తయారు చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, ఆ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి రవిశంకర్ మాట్లాడుతూ, కొన్ని అభ్యంతరాలను తెలియజేశారు. వాటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి పోతన్న మాట్లాడుతూ, ఓటర్ల జాబితా పట్ల తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని, పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. బిఎస్పి ప్రతినిధి సోములు కూడా జాబితా పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ దయానంద్ మాట్లాడుతూ, గతం కంటే ప్రస్తుత జాబితా మెరుగయ్యిందని, చిన్నపాటి లోపాలు కూడా లేకుండా మరింత పకడ్బంధీగా తుది జాబితాను రూపొందించాలని కోరారు. ఈ సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, వివిధ నియోజకవర్గాల ఇఆర్ఓలు, ఆర్‌డిఓలు, తాశిల్దార్లు, డిటిలు పాల్గొన్నారు.

## "స్పందన" ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం చేయాలి

**- విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక**



**విజయనగరం క్రైమ్, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు "స్పందన" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం. దీపిక గారు నవంబరు 27, సోమవారం నాడు నిర్వహించారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరిం చి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల ని, ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించా రు. "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 42 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.స్పందన"లో స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆ దేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, దిశ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్బీ సిఐ ఎస్బీ సిఐ కే.కే.వి.విజయనాథ్, డిసిఆర్బీ ఎస్ఐలు వాసుదేవ్, ప్రభావతి.

## 4వ విశాఖ ఆర్గానిక్ మేళాను జయప్రదం చేయండి



**విశాఖఫట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 8 నుండి 11 వ తేదీలలో ఎ.యు. ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స జరుగుతుంది.డా. హరిబాబు, గవర్నర్, మిజోరాం4వ విశాఖ ఆర్గానిక్ మేళాను జయప్రదం చేయండి అని మిజోరం గవర్నర్ డాక్టర్ కె. హరిబాబు కోరారు. సోమవారం ఉదయం తన స్వగృహంలో మేళా పోస్టర్ విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 8 నుండి 11 వ తేదీలలో ఎ.యు. ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స ఈ ఎగ్జిబిషన్ జరుగుతుంది అని దీనిని జయప్రదం చేయాలని మిగతా 2లో

## తగరపువలస జస్వంత్ షాపింగ్

# మాల్ లో భారీ అగ్ని ప్రమాదం

**- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి వర్యులు**

**- ఎమ్మెల్యే బిలిముత్తంశెట్టి శ్రీనివాసరావు**



**తగరపువలస, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** తగరపువలస షిరిడి సాయిబాబా గుడి దగ్గర లో ఉన్న జస్వంత్ షాపింగ్ మాల్ లో నిన్న రాత్రి 9.గంటల సమయంలో పొగ రావడాన్ని గమనించిన స్థానికులు పోలీసు వారికి సమాచారం అందించారు వెంటనే దగ్గరలో ఉన్న ఫైరింజన్ తో పాటు విజయనగరం విశాఖపట్నం జిల్లాలో ఉన్న ఫైరింజన్స్ తీసుకు వచ్చి ఉదయం వరకు మంటలు అదుపులోకి తీసుకువచ్చారు విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు అవంతి శ్రీనివాసు సంఘటనా స్థలాన్ని చేరుకుని బాధితులను ఓదార్చారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రమాదం ఎ కారణంగా జరిగిందో తెలుసుకొని నివేదిక అందజెయ్యాలని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా షాపింగ్ మాల్స్ లో తగు జాగ్రత్తలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు ప్రమాద జరిగిన స్థలంలో పర్యటించారు. జస్వంత్ రెడిమెడ్ షాప్ తో పాటు పక్కనే ఉన్న ఆఫీస్ క్రింద ఉన్న సంతోష్ రెడిమెడ్ షాప్ కూడ పూర్తిగా దగ్ధమైంది...ఆ బాధితులతో కూడ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ గారు మాట్లాడి ఎంత నష్టం వాటిల్లింది అధికారులకు తెలియపరచారు...వర్తక సంఘం వారుతో కూడ మాట్లాడి బాధితులను ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## గొర్రెలు మేకల పెంపకందార్లకు

# ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ



**వి మాడుగుల, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** జీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో బాగంగా మాడుగుల గ్రామానికి చెందిన గుంపాన అప్పారావు, బర్నికాన అప్పారావు లకు చెందిన 120 మేకలకు ఆరోగ్య సంరక్షణ కార్డులను సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు సోమవారం పంపిణీ చేశారు. మండలంలో ఇప్పటివరకు 2260 గొర్రెలు ,మేకలకు 113 కార్డులు మరియు 3056 పశువులకు 784 కార్డులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ క్యూ ఆర్ కోడ్ కలిగిన హాలోగ్రామ్ స్టిక్కర్లు అంటించిన ఆరోగ్య సంరక్షణ కార్డులు గొర్రెలు, మేకలకు ప్రతి 20 జీవాలకు 1 కార్డు ఇవ్వటం జరుగుతుందని రైతులకు ఇచ్చే కార్డు లో 20 పేజీలు కలిగి ఉంటుంది అన్నారు. అందులో ప్రతి గొర్రె ,మేక యొక్క ఆరోగ్య స్థితి నమోదు . కార్డులో ప్రతి జీవానికి అందించిన వాక్సిన్, నట్టలు నివారణ మందుల పంపిణీ చేసిన వివరాలు, చేయబడుతుంది అన్నారు భీమా వివరాలు, జీవాల యొక్క అమ్మకాలు మరియు కొనుగోలు వివరాలు కూడా నమోదు చేయబడతాయి అన్నారు. కావున, రైతులందరు తమ రైతు భరోసా కేంద్రం లోని పశు వైద్య సహాయకుని వద్ద ఈ కార్డులు తీసుకోవాలని తెలియజేశారు.

# కోటవీధి శ్రీ భోగలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు

**ఆలయ చైర్మన్ ఆళ్ళ నాగేశ్వరరావు చే ప్రసాదాలు వితరణ**



**అనకాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** అనకాపల్లి కోటవీధి శ్రీ భోగలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ ఆళ్ళ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు బి.ఎస్.ఎం.కె జోగినాయుడు మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీకమాసంలో పలు దేవాలయాల్లో క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా శివాలయంలో ప్రసాదాలు పంపిణీ చేపట్టామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ చైర్మన్ పి.ఎస్ అప్పారావు, గౌరవాధ్యక్షులు పెంటకోట నర్సింగరావు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి భర్నికాన శ్రీనివాసరావు, క్లబ్ డైరెక్టర్లు ఆడారి ప్రేమ్ కుమార్,పీలా రామకృష్ణ, కర్రి మల్లేశ్వరరావు, కె. జగ్గారావు, రామకృష్ణ,బుద్ధ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ యాత్రకు సాదర స్వాగతం



**పాయకరావుపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** బిజెపి ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవేందర్ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అనంతపురం నుంచి విశాఖపట్నం వరకు చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర పాయకరావుపేట చేరుకున్న సందర్భంగా బిజెపి శ్రేణులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సీపట్నం సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాయకరావుపేట మెయిన్ రోడ్డు లో ర్యాలీ నిర్వహించి వై జంక్షన్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు,ఎస్సీ జిల్లా అధ్యక్షులు ఏ.కొండబాబు, పాయకరావుపేట అసెంబ్లీ కన్వీనర్ శ్రీరంగం రమేష్,బిజెపి నాయకులు ఇందుగపల్లి శివప్రసాద్, విజయబాబు, లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కువల కుమార్, గంపల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఉద్యమానికి

# మద్దతు తెలిపిన టిడిపి నాయకులు



**పాయకరావుపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** కాకినాడ జిల్లాలో ఉన్న సెజ్ లో ఏర్పాటు అవుతున్న బల్క్ డ్రగ్ పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థాలను వెంకటనగరం గ్రామ సమీపంలో సముద్రంలో విడుదల చేసేందుకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనులను మత్స్యకారులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వంగలపూడి అనిత అదేశాల మేరకు సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథం, మాజీ జెడ్పీటీసీ వంకా సత్యనారాయణ, కంకిపాటి వెంకటేశ్వరరావు, గారా కృష్ణ ప్రసాద్, తాతారావులు, వంకా రమణ పైప్ లైన్ వేస్తున్న ప్రదేశాన్ని సందర్శించారు. ఈ మేరకు పైప్ లైన్ కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న మత్స్యకారులకు టిడిపి నాయకులు తమ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంకా శివ,హరి, త్రిమూర్తులు, గాలిబాబు, పేర్రాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత్ రాజ్యాంగం ఉల్లంఘంపై

# రాష్ట్రపతి కి తెలుగు శక్తి లేఖ



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఫామ్ సెవెన్ లేకుండా ఓట్లు తొలగించారని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అతి పెద్ద స్కామ్ అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం మధ్యాహ్నం విశాఖపట్నం లో ఒక ప్రైవేట్ హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం భారత్ రాజ్యాంగం ఉల్లంఘం పై రాష్ట్రపతికి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ లేఖ రాశారు. రాష్ట్రపతికి రాసిన లేక విడుదల చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి తన రాబోయే జన్మదినం అంటే డిసెంబర్ 21వ తేదీన జైలులో జరుపు కుంటారని రామ్ తెలిపారు. ఎందుకంటే రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా.. వలం టీర్ల సాయంతో తొలగించిన ముఖ్యమంత్రి ప్రధాన సూత్రధారుడని రామ్ ఆరోపిం చారు. ఇప్పటికే జాతీయ మానవ హక్కుల కమిషన్ ఢిల్లీలో కేసు నమోదు చేశానని, కేస్ నెంబర్ 1905/1/21/2023 నమోదు అయిందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలలో ఓడిపోతానని భయం పట్టుకుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారో వారిని వాలంటీర్ల సాయంతో గుర్తించి వారి ఓట్లను తొలగించాలన్నారు. ఈ దుస్థితి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జరగాయని రామ్ తెలిపారు. జిల్లా ఎలక్ట్రోల్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు కూడా ఓట్ల తొలగింపు స్కామ్ లో భాగస్వాములేనని ఆరోపించారు. ఈ పరిస్థితులలో రాష్ట్రంలో మొత్తం ఓట్లు అన్నింటిని రద్దుచేసి.. నూతనంగా ఓటర్ల జాబితాను తయారు చేయాలని తెలిపారు. కాగా ఓట్ల తొలగింపు అక్రమాలకు సంబంధించి తన వద్ద సాక్షాధారాలు ఉన్నాయని, వాటిని రాష్ట్రపతికి మాత్రమే అందజేస్తానన్నారు. ప్రజలను మోసానికి ద్రోహానికి గురిచేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సెక్షన్ 124 ఎ, సెక్షన్ 409 ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూరు నికుంజ, భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి

# దేవస్థానంలో సామూహిక వ్రతాలు

**కార్తీక పౌర్ణమి పూజలకు పోటెత్తిన భక్తజనం**



**అనకాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** అనకాపల్లి సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన సోమవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అలాగే కార్తీక మాస రెండువ సోమవారం కావడంతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతలకు అధికసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కే.ఎం నాయుడు, కార్యనిర్వహణాధికారి కీర్తి ఆదినారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు విద్యాసాగర్ శర్మ, ధర్మకర్తలు నేతల చంద్రకళ, పెంటకోట అప్పలనాయుడు, తగరంపూడి నర్సింగరావు, మారిశెట్టి శ్రీనివాసరావు, తాడి నాగలక్ష్మి, విజ్జపు ముకుంద, ఎం విద్యాసాగర్, శంకర్రావు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామయ్యవలస గ్రామానికి నాలుగున్నర

# ఏళ్ళలో వైసీపీ చేసిందని శూన్యం

**- జగనన్న కాలనీలు ఇవ్వలేదని గ్రామ ప్రజలు ఆవేదన**

**- డిసెంబర్ లో కాలనీలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ**

**పద్మనాభం, నవంబర్ 27, మెజర్‌న్యూస్:** మండలంలో సామయ్యవలస గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావును నాలుగున్నర ఏళ్లలో వైసీపీ చేసింది శూన్యమని గ్రామ ప్రజలు నిలదీసారు. అలాగే గ్రామ మంచినీటి సమస్యను గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని ప్రజలు వాపోయారు. పాలకులు కనీసం గ్రామంలోకి రాలేదని వారు అన్నారు. మొదటి విడతలో జగనన్న కాకనీలు ఒక్కటీకూడా తమకెందుకు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై ఎమ్మెల్యే అవంతి స్పందించి డిసెంబరులో జగనన్న కాలనీలు , మంచినీటిని కల్పిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం ఏనుగులపాలెంలో నిర్వహించిన ఇదే కార్యక్రమంలో ప్రజలు నుండి అదే కాలనీల సమస్య ఎమ్మెల్యేకు ఎదురైంది. అయితే మొదటి విడతలో సామయ్యవలస, ఏనుగులపాలెం గ్రామాల ప్రజలకు జగనన్న కాలనీలు ఎందదుకు ఇవ్వలేదని ఎమ్మెల్యే స్థానిక నాయకులపై మండిపడ్డారు. అయితే ఎమ్మెల్యే అవంతికి శిరతలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, నాయకులు అముజూరి అప్పారావు, రమణ, మహేష్, మరగడ అప్పారావు, నారాయణరావు, ఎంపిడిఒ. ఎం. విజయకుమార్, పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో ద్వితీయ స్థానంలో

# నిలిచిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు



**పాయకరావుపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** సౌత్ రీజియన్ "భారత్ కో జానో" క్విజ్ పోటీలలో జూనియర్స్ విభాగంలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అజితేష్ త్రిపాఠీ (8 వ తరగతి) మరియు కామిరెడ్డి గణేష్ పార్థు (7 వ తరగతి) ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ క్విజ్ పోటీల నందు విద్యార్థులకు భారతదేశం యొక్క పురాతన మరియు ఆధునిక వైభవం,భారతదేశ సాహిత్యం,సంస్కృతి, సాంప్రదాయాలు మరియు వర్తమాన వ్యవహారాలు అనే అంశాల పై దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గోవా రాష్ట్రాల నుండి ప్రాంత్ స్థాయి విజేతలు 8 బృందాల విద్యార్థులు పాల్గొనగా తమ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించడం హర్షణీయమని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి.హెచ్.విజయ్ ప్రకాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## నకిలీ కుల ధృవీకరణ పత్రాల

# జారిపై సమగ్ర విచారణ చేయాలి

**- గిరిజన సంఘం డిమాండ్**



**డుంబ్రిగుడ, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఏజెన్సీలో గిరిజన నేతరులకు నకిలీ ఎస్టి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసి ఉండడం పై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ చేపట్టాలని గిరిజన సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ టి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం ఆ సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది . ఈ సందర్భంగా సమస్యలపై సంఘం నాయకులు చర్చించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన 1/70 భూపతిరెడ్డి చట్టాన్ని ప్రతిష్టంగా అమలు పరచాలని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా గిరిజన ప్రాంతంలో గిరిజన నేతలు అక్రమ కట్టడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని చెప్పారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు నాలుగున్నర ఏళ్ళు గడుస్తున్న ఇప్పటికీ గిరిజన స్పెషల్ డీఎస్సీ, హెచ్డి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం పై వారు మండిపడ్డారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు గిరిజన ప్రాంతంలో గిరిజన అభ్యర్థుల తోనే పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో గిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో వందశాతం రిజర్వేషన్ కల్పించేందుకుగాను గతంలో కల్పించిన జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించి ,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని చెప్పారు. తక్షణమే ఈ సమస్యలపై ఉన్నతాధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పి సురేష్ కుమార్ ,మండల నాయకులు రామచందర్, రామ్మూర్తి, దొంబు, కోటి బాబు, అచ్యుతరావు, సత్తిబాబు ,మోహన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో అనకాపల్లి

## జీవిఎంసి హైస్కూల్ విద్యార్థులకు పతకాలు పంట

**అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి అభినందన**



**అనకాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఇటీవల కడప జిల్లా కోడూరు లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధం గల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన టైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలలో అనకాపల్లి జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులకు పతకాలు పంట పండింది. ఆ హైస్కూల్ చెందిన డి.ఎస్.ఎస్ అంజనీ ప్రియ అండర్ 17 లో 68 కేజీల విభాగంలో గోల్డ్ మేడల్ సాధించగా, డి జాహ్నవి అండర్ 19 లో 48 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించడం జరిగింది. ఈసందర్భంగా స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి చేతుల మీదుగా విజేతలైన విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్స్ అందజేసి, విద్యార్థులను ఎంపీ డాక్టర్ సత్యవతి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ కోచ్ మురళీకృష్ణ ,కోచ్ డి.వి రమేష్ ,కోచ్ శేఖర్, డి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలను ప్రతీ పిఎస్‌లో ఉంచాలి

**- జిల్లా పరిశీలకులు జె.శ్యామలరావు**

**- భోగాపురం, విజయనగరం మండలాల్లో పర్యటన**



**భోగాపురం/ విజయనగరం, నవంబరు 27, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితాలను ప్రతీ పోలింగ్ స్టేషన్లో ఉంచాలని, జిల్లా పరిశీలకులు, రాష్ట్ర ఉన్నతవిద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఆదేశించారు. ఆయన సోమవారం జిల్లాలో పర్యటించారు. భోగాపురం మండలం రాజాపులోవ గ్రామంలోని 196,197 పోలింగ్ కేంద్రాలను, విజయనగరం విటి అగ్రహారంలోని 58-63 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బిఎల్ఓలతో మాట్లాడి, సవరణ ప్రక్రియను తెలుసుకున్నారు. ఫారమ్ 6,7,8 దరఖాస్తులను పరిశీలించారు. కొత్త ఓటర్లపై ఆరా తీశారు. 18 ఏళ్లు నిండినవారిందరికీ ఓటు హక్కు కల్పించాలని ఆదేశించారు. ఓట్ల తొలగింపు ప్రక్రియపై ప్రశ్నించారు. ఇంటింటి సర్వేపై ఆరా తీశారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం వాటిని వెంటవెంటనే ఆన్‌లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఇఆర్ఓ నూకరాజు, ఆయా మండలాల తాశిల్దార్లు బంగార్రాజు, కోరాడ శ్రీనివాసరావు, డిప్యుటీ తాశిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ బదిలీ!



**జి మాడుగుల, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** జి మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులునిర్వహించిన సత్యనారాయణ బదిలీ అయ్యారు. మండలంలో గంజాయి నిర్మలకు విశేష కృషి చేసి గంజాయికి బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు గిరిజనులకు అవగాహన కల్పిస్తూ విత్తనాల పంపిణీ చేస్తూ ప్రజల మండనాలు పొందిన సీఐ సత్యనారాయణ ఆకస్మిక బదిలీ మండల వాసులలో ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈయన స్థానంలో విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తున్నరమేష్ సిఐగా రానున్నారు. బదిలీపై వెళ్లిన సత్యనారాయణ కు ఎక్కడ పోస్టింగ్ కేటాయించలేదని ప్రస్తుతానికి వేకెన్సీ రిజర్వ్ లో ఉంచినట్లు తెలుస్తుంది.

## ఆటోలపై పెండింగ్ లో ఉన్న

# ఈ చలానాలు రద్దు చేయాలి

**ఏపీ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ వినతి**



**అనకాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆటోలు పై పెండింగ్ లో ఉన్న పాత ఈ చలనాలు రద్దుచేసి డ్రైవర్ల కు జీవనోపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. అనకాపల్లి ట్రాఫిక్ సిఐ టి. శ్రీనివాస్ కు ఆటో కార్మికులు తరుపున పలు సమస్యలపై కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ ఆటో లో స్కూల్ పిల్లలు పదవ తరగతి లోపు పిల్లలు పది మంది వరకు, కాలేజీ పిల్లలు ఎనిమిది మంది ఆటోలో తీసుకు వెళ్లడానికి అనుమతించాలని కోరారు, అలాగే పోలీస్ అధికారులు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు కు ఉచిత వైద్య శిబిరంనిర్వహించాలని, అనకాపల్లి పట్టణంలో ఆటో లకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ఐ సత్యనారాయణ ,సంఘం జిల్లా అధ్యక్షులు కోరిబిల్లి జగదీష్, ఫెడరేషన్ నాయకులు పిల్ల రాజు,పెదిరెడ్ల నాగేశ్వరరావు, మాణిక్యం, వెంకటేష్ ,సిహెచ్ నాయుడు, అప్పారావు, జగన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## నారా లోకేష్ ను కలిసిన అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్



**అనకాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** రాజోలు నుంచి పునః ప్రారంభమైన యువగళం పాదయాత్ర లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను సోమవారం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజోలు పి.గన్నవరంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర పునః ప్రారంభించారు. ఈసందర్భంగా యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగాలని నాగజగదీష్ అభినందనలు తెలియజేసినట్లు నాగజగదీష్ తెలిపారు. అలాగే ఇటీవల అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన బీసీ సదస్సు విజయవం తమైందని, ఆ సదస్సు కు 26 కులాలకు సంబంధించిన నాయకులు హాజరై బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు న్యాయం జరుగుతుందని, అన్ని విధాలు గా ఆదుకుంటామని లోకేష్ కు తెలియజేసినట్లు నాగజగదీష్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోలిశెట్టి శ్రీనివాసరావు, కడిమిశెట్టి నరసింహారావు, కాండ్రేగుల సత్యనారాయణ, కాండ్రేగుల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో కార్తీక పౌర్ణమి పూజలు



**దేవరాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలంలోని తిమిరాం శారదా నది ఒడ్డున ఉమా నీలకంఠేశ్వర స్వామికి సోమవారం కార్తీక పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ దేవాలయానికి మండల నలుమూలల నుంచి తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శివనామ స్మరణతో పరమేశ్వరుడిని దర్శించుకుంటున్నారు. మండలంలోని దేవరాపల్లి, బోయిలకింతాడ, మొదలగు ఆలయాల్లో కార్తీక మాస శోభ సంతరించింది. తిమిరాం శివాలయం ఆలయ ప్రధాన అర్చకుడు పాకాల కామేశ్వరరావు భక్తులకు కార్తీక పౌర్ణమి విశిష్టతను తెలియజేశారు. ఈ పౌర్ణమి సందర్భంగా దేవాలయాల్లో శివనామస్మరణతో భజనలు చేశారు. దీంతో పల్లె గ్రామాలలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

# యువగళానికి" కోరాడ" సంఘీభావం



**ఆనందపురం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రారంభమైన రెండవ విడతయువ గళం పాదయాత్రలో పాల్గొని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుని కలుసుకొని భీమిలి అసెంబ్లీ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు సంఘీభావం తెలిపారు. కాసేపు లోకేష్ తో పాదయాత్ర జరిపి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ పాదయాత్రలో కోరాడ రాజబాబు తో పాటు విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి గండ్రెడ్డి రమేష్, భీమిలి నియోజకవర్గం వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుండు చినబాబు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు



ఆరిలోవ, నవంబర్ 27 మేజర్ న్యూస్ : పవిత్ర కార్తీక పౌర్ణమి రెండో సోమవారం సందర్భంగా ఆరిలోవ ప్రాంతంలో పలు శివాలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. 12వ వార్డు పెదగదిలి లో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు కోలా బంగారయ్య ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి, జ్వాలాతోరణం, కార్తీక మాసం రెండో సోమవారం పూజలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుండి భక్తులు స్వామిని దర్శించుకుని పంచామృత అభిషేకాలు చేశారు. ధ్వజ స్తంభం, జమ్మి చెట్టు వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సూర్యనారాయణ దంపతులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకుఅసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు.

## 29 న అయ్యప్ప స్వాముల భారీ అంబలం పూజ



ఆరిలోవ, నవంబర్ 27, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ ఆలయ ప్రాంగణం వద్ద శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో ఈనెల 29 న బుధవారం సాయంత్రం 6 నుండి ప్రయాగ చక్రవర్తి గురు స్వామి స్వరాభిషేకం తో మావుడూరు సంపత్ కుమార్ శర్మ గురుస్వామి తాంత్రిక పూజా విధానం తో భారీ అంబలం పూజా నిర్వహిస్తున్నారు. అయ్యప్ప స్వాములు , భవానీ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజ ను విజయవంతం చేయాలని శబరి పీఠం స్వాములు కోరారు.

## 4వ విశాఖ ఆర్గానిక్ మేళాను జయప్రదం చేయండి



విశాఖఫట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్: డిసెంబర్ 8 నుండి 11 వ తేదీలలో ఎ.యు. ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ జరుగుతుంది.డా. హరిబాబు, గవర్నర్, మిజోరాం4వ విశాఖ ఆర్గానిక్ మేళాను జయప్రదం చేయండి అని మిజోరం గవర్నర్ డాక్టర్ కె. హరిబాబు కోరారు. సోమవారం ఉదయం తన స్వగృహంలో మేళా పోస్టర్ విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 8 నుండి 11 వ తేదీలలో ఎ.యు. ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ ఈ ఎగ్జిబిషన్ జరుగుతుంది అని దీనిని జయప్రదం చేయాలని కోరారు. ప్రపంచానికి ఆహారం అందించే రైతులకు ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు జలగం కుమార్ స్వామి,గో ఆధారిత ప్రకృతి రైతుసంఘం నాయకులు పి ఎల్ ఎన్ రాజు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, సత్యా మధుసూదన్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలలో ఎన్టిపిసి దీపాంజలి నగర్ విద్యార్థుల ప్రతిభ



పరవాడ నవంబర్ 27 మేజర్ న్యూస్ తమ ఉద్యోగుల పిల్లలు చదువుతోపాటు క్రీడా పోటీల్లో కూడా మెరుగైన విజయాలు సాధించాలంటే సింహాద్రి ఎన్టిపిసి జి జి ఎం సంజయ్ కుమార్ సిన్హా అన్నారు.ఈనెల 24, 25 ,26 తేదీలలో విశాఖపట్నంలో పోర్ట్ స్టేడియంలో 19వ అంతర్జాతీయ కరాటే పోటీలు జరిగాయి.ఈ పోటీలకు పరవాడ ఎన్టిపిసి దీపాంజలి నగర్ కి చెందిన విద్యార్థులు రెండు విభాగాలలో పాల్గొని పథకాలు కైవసం చేసుకున్నరు. వీరిలో అశ్విన్ అనీష్ రెండు బంగారు పథకాలు సాధించగా , కే.కే.ఎస్ సాత్విక్ రెండు బంగారు పతకాలు సాధించారు. అది కొందరు విద్యార్థులు కే.కే.వైష్ణవి ,.టి.సుమశ్రీ ,టి భవ్య ,సమీక్ష సాహూ ,గొర్లి వంశీ,లు కూడా పతకాలు కలవడంతోను వీరు అందర్నీ సింహాద్రి ఎన్టిపిసి గ్రూప్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, డీజీఎం (%ఎ=%)అనిత్ కుమార్ , డీ.జీ.ఎం. పి అండ్ ఎస్ వి.సంతిల్ కుమార్ ,ఐ.సి.హెచ్.స్టాఫ్ ఎంపీపీ లో జరిగిన ఒక కార్యక్రమంలో వీరందరిని అభినందించారు. వీరికి కోచ్ గ వ్యవహరించిన గొర్లి పుష్పారావుని కూడా అభినందించారు. ఇలాంటి పథకాలు ఇంకా ఎన్నెన్నో ఎ.న్టి.పి.సి.కి సాధించి పెట్టాలని కోరారు.

# రాష్ట్రస్థాయి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాసభకు తరలిరండి

## ఏపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కే.సుమన్

**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి అవుట్ సోర్సింగు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని ఏపీ జేఏసీ (అనుబంధ) రాష్ట్ర అధ్యక్షులుకె.సుమన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని జెమ్స్ కార్యాలయంలో జివిఎంసి అవుట్ సోర్సింగు ఉద్యోగులు, జెమ్స్ కార్యవర్గం సభ్యులతో సమీక్షించి, డిసెంబర్ 10వ తేదీన విజయవాడ గాంధీనగర్ లో జింఖానా గ్రౌండ్ లో జరిగే రాష్ట్రస్థాయి అవుట్ సోర్సింగు ఉద్యోగుల ప్రథమ మహాసభకు ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా జి.వి.యం.సి. ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతోకాలంగా ప్రైవేట్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగు ఉద్యోగులను వైయస్సార్ ప్రభుత్వం కాంటాక్ట్ పద్ధతిని రద్దుచేసి అప్కాస్ (%ఆ్రాజూ%)అనే సంస్థను ఏర్పాటు చేసి అవుట్ సోర్సింగు ఉద్యోగులకు భద్రత కల్పించిందని తెలిపారు. అవుట్ సోర్సింగు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా అన్ని కార్యాలయంలోని అవుట్ సోర్సింగు ఉద్యోగులు, విజయవాడ గాంధీనగర్ లో జింఖానా మైదానంలో జరిగే అవుట్ సోర్సింగు ఉద్యోగుల ప్రథమ మహాసభకు తరలివెళ్లాలని పిలుపునిచ్చారు.అవుట్ సోర్సింగు ఉద్యోగులు న్యాయపరమైన హక్కులను ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో పాటు ప్రభుత్వం నుండి హామీ పొందేదుకు జేఏసీ నిర్ణయం తీసుకుందని, అందుకుడిసెంబర్ 10వ తేదీన విజయవాడలో జరిగే మహాసభకు అందరూ హాజరు అయ్యి సభ ను జయప్రదం చెయ్యాలని కోరడం అయినది.ఈ సంధర్బం గా డిసెంబర్ 10వ తేదీన విజయవాడలో జరిగే మహాసభకు సంబంధించి గోడ పత్రిక ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యలయములోజెమ్స్ యూనియన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, జనరల్ సెక్రటరీ అప్పలరాజు, గౌరవ అద్యుక్షులు వామనరావు గారు మరియు జివిఎంసి ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రతినిధుల అయిన మోహన్ కుమార్ అవుపాటి, సన్యయ్య పాత్రుడు, శ్రీను బాబు మరియు జివిఎంసి లో పని చేస్తున్న వివిధ హోదాల అవుట్ సోర్సింగు ఉద్యోగులుపాల్గొన్నారు.



# ఎస్‌హెచ్‌జి సభ్యులకు జీవనోపాధిపై శిక్షణ

## జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పట్టణ సమాఖ్య పరిధిలో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులకు సుస్థిర జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రగతి యూనిట్లు అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారని జివిఎంసి పథక సంచాలకులు యు సి డి కె.వి పాపునాయుడు తెలిపారు. సోమవారం జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు కేఎల్ యూనివర్సిటీలో నాలుగు రోజులు శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘ మహిళలకు సర్టిఫికెట్లు అందించామని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు.జివిఎంసి యు సి డి పరిధిలో స్వయం సహాయక సంఘం మహిళల లో ప్రతి గ్రూపులో ఒక్కొక్కరు చొప్పున ఆసక్తిగల స్వయం సహాయక సంఘ మహిళలకు నాలుగు రోజులు పాటు నైపుణ్యాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి పై శిక్షణ ఈనెల నవంబర్ 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు కేఎల్ యూనివర్సిటీ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. 7 మంది స్వయం సహాయక సంఘ మహిళలకు కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ వర్కు, 05 మంది పేపర్ ప్లేట్స్ తయారీ, నలుగురకు క్లాత్ మరియు జూట్ బ్యాగ్ తయారీ మరియు స్క్రీన్ ప్రింటింగ్, ఒకరికి ఆర్టిఫిషియల్ జువెలరీ తయారీ ట్రేడ్ నందు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీరికి శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యాపార అభివృద్ధికి కనీస వడ్డీకే రుణం మంజూరు చేస్తామని, యూనిట్ నిర్వహణ సమయంలో కొంతకాలం రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతి సోమవారం ప్రజా రవాణాను ఉపయోగించండి

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** - కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతి సోమవారం కాలుష్య నియంత్రణ కొరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని నగర ప్రజలకు, వివిధ కంపెనీలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపు నిచ్చారు. సోమవారం ఆమె నగర కాలుష్య నిర్మూలనలో భాగంగా ప్రతి సోమవారం వచ్చినట్లుగానే తమ క్యాంపు కార్యాలయం నుండి ఎపిఎస్ ఆర్టిసి బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని "డయల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని, నగరంలో శబ్దకాలుష్యం, వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసి ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారులు, నగర ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కాలుష్యం నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.



# జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## అర్జీదారుల నుండి 206 వినతుల స్వీకరణ-జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. అర్జీదారుల నుండి స్వీకరించే వినతులపై తక్షణ పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం(స్పందన)కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. అందులో భాగంగా ప్రజల నుంచి 206 వినతులను స్వీకరించిన కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు, సూచనలు జారీచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో జరిగే కార్యక్రమాలకు జిల్లా స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున తొలి ప్రాధాన్యతను ఇస్తూ, నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు.అర్జీదారు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని, అసంతృప్తితో రీ-ఓపెన్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కాగా సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 95, జి.వి.ఎం.సి సంబంధించి 49, పోలీసు శాఖకు సంబంధించి 18, ఇతర శాఖలకు సంబంధించి 44 వెరసి 206 విజ్ఞప్తులు అందాయి.

ఆడుదాం ఆంధ్రా లోగోను ఆవిష్కరించిన కలెక్టర్

వచ్చే నెల 15 నుండి ప్రారంభం కానున్న 'ఆడుదాం ఆంధ్రా' టోర్నమెంట్ క్రీడా సంబరాల లోగోను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, సెట్విస్ సీఈవో డి.కీర్తి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి జూన్ గాలియో తో కలిసి స్పందన కార్యక్రమంలో సోమవారం ఆవిష్కరించారు. క్రీడారంగంలో యువతను సమున్నత రీతిలో ప్రోత్సహించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఆడుదాం ఆంధ్రా" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని,లి'ఇది అందరి ఆట'లిఅని అన్నారు. ఈ సంబరాలు పండుగ వాతావరణంలో నిర్వహించా లని, ఈ క్రీడల కోసం నేటి నుంచి ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏ.సి.పి బాపూజీ, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, జి.వి.ఎం.సి అడిషనల్ కమీషనర్ వర్మ,డి.ఎల్.డి.ఓ పూర్ణిమదేవి, ఇతర పోలీసు, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి జెండా నిమ్మలపై టిడిపి నాయకుల ఆగ్రహం

పరవాడ ,నవంబర్ 27,మేజర్ న్యూస్:ఇటీవల పెద్ద నియోజకవర్గంలో వైసిపి పార్టీ జెండాదిమ్మలను ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మించి వాటిపై వైసీపీ జెండాను ఎగరవేయడంతో నియోజకవర్గ వారీగా టిడిపి ,జనసేన నాయకులు ,వైసిపి నాయకులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు పెందుర్తి ఎమ్మెల్యే అధిప్ రాజ్ తీరుపై ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు .ఇందులోపెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ప్రభుత్వ కార్యాలయాల దగ్గర త్రివర్ణ పతాకం తప్ప ఇంక ఏ ఇతర జెండా ఎగరవేయకూడదు అని నియమావళి ఉన్న వాటిని పట్టించుకోకుండా తన సొంత కార్యాలయాలు కింద పార్టీ కార్యాలయం లాగా అవివేకంతో అహంకార భావంతో ప్రభుత్వ కార్యాలయాల దగ్గర వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఎగర వేస్తున్నారని అన్నారు.ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.ఎమ్మెల్యే వెంటనే తెలుసు కొని ఈ జెండాలను తొలగించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నానని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నానని అలా లేని పక్షాన తెలుగుదేశం పార్టీ న్యాయపోరాటంతో పాటు వైఎస్ఆర్సిపి వాళ్ళు ఎక్కడెక్కడ జెండాలు ఎగరవేశారో వాటి పక్కన జనసేన తెలుగుదేశం జెండాలను ఎగరవేస్తానని హెచ్చరిస్తున్నాన ని అన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో పారదర్శక విధానాలు పాటించాలి



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శక విధానాలు అవలంభించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, విశాఖపట్టణం జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు (రోల్ అబ్జర్వర్) జె. శ్యామలరావు ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా విమాన మార్గం ద్వారా సోమవారం ఉదయం ఆయన విశాఖపట్టణం చేరుకున్నారు. ఈ సందర్భంగా గాజువాక, పశ్చిమ, ఉత్తర అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాబితాలను, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్పులు చేర్పులు, తొలగింపు, నోటీసుల జారీ తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు, పోలింగ్ కేంద్రాల నిష్పత్తి, కొత్త ఓటర్ల చేరికలపై ఆరా తీశారు. గాజువాక నియోజకవర్గ పరిధిలోని అక్కిరెడ్డిపాలెంలో జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ముందుగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. 154 నుంచి 162 వరకు గల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పొరపాట్లు కూడా జరగడానికి వీలులేదని, జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మర్రిపాలెం సౌత్ రైల్వే ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, ఉత్తర నియోజకవర్గ పరిధిలోని సీతమ్మధార పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఓటర్ల తొలగింపు విషయంలో జాగురూకత వహించాలని, డూప్లికేట్ ఓట్లను తొలగించే క్రమంలో నోటీసులు జారీ చేయాలని, సదరు ఓటరు అంగీకారం తీసుకున్న తర్వాత మాత్రమే చర్యలు తీసుకోవాలని చెప్పారు. నోటీసులు జారీ చేసి సంబంధిత రశీదను భద్రంగా ఉంచాలని, రికార్డులను పక్కా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా జాబితా సవరణ ప్రక్రియను, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని చెప్పారు.పర్యటనలో ఆయన వెంట ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ప్రత్యేక ఉప కలెక్టర్లు లక్ష్మారెడ్డి, అఖిల, తహశీల్దార్లు ఆనంద్ కుమార్, కె. జయ, శ్రీవల్లీ, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయిలో ఎన్టిపిసి సింహాద్రి కి అవార్డు



పరవాడ నవంబర్ 27 మేజర్ న్యూస్:సింహాద్రి ఎన్టీపీసీ తన సామాజిక అవసరాల నిధులతో బాలిక సంక్షేమం కొరకు నిధులు ఖర్చు చేసి దేశంలోనే ఉత్తమ సంస్థగా అవార్డును సాధించింది .ఈ మేరకు సోమవారం ఎన్ టి పి సి పి ఆర్ ఓ అఖిలేష్ త్రిపాఠి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. న్యూఢిల్లీలో పి ఆర్ఎస్ ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థల్లో సిఎస్సార్ నిధులతో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక సర్వేలు నిర్వహించి వాటిలో అత్యున్నతగా ఎంపికైన వాటికి అవార్డుల ప్రధానం చేస్తారని వీటిలో భాగంగా సింహాద్రి ఎన్టీపీసీ 2 0 23 సంవత్సరంలో బాలిక సాధికారత కొరకు చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమమైనవిగా గుర్తించి పి ఆర్ఎస్ఐ ఆధ్వర్యంలో ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పిఆర్ఎస్ ఐ అధ్యక్షులు అజిత్ పాఠక్, జనరల్ సెక్రటరీ పి.ఎల్.కె ఎన్టిపిసి సింహాద్రి నుండి అవార్డు స్వీకరణకు హాజరైన కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ అఖిలేష్ త్రిపాటికి అవార్డును అందించారని తెలిపారు. తమకు ఈ అవార్డు రావడానికి కృషి చేసిన తమ అధికారులు ఉద్యోగులకు ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు

# విశాఖ కీర్తి పెంచాలి

**- ప్రతిభ తొ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**- క్రీడాకారులుగా రాణించి దేశానికి స్ఫూర్తి కావాలి- విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ**



విశాఖపట్నం,నవంబర్ 27 మేజర్ న్యూస్: ప్రతిభతో రాణించి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విశాఖ పార్లమెంటు సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. బెస్ట్ క్రీడాకారులు గా రాణించి విశాఖకు తద్వారా భారత దేశం కు కీర్తి ప్రతిష్టలను పెంచాలన్నారు.గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన అంతర్ జిల్లాల బాస్కెట్బాల్ పోటీల్లోవిజేతగా నిలిచిన విశాఖ జిల్లా పురుషుల జట్టు,ద్వితీయ స్థానం సాధించిన మహిళా జట్టును ఎంపీఎంవీవీ సత్యనారాయణ తన కార్యాలయంలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతక్రీడలు పట్ల ఆసక్తి చూపించాలన్నారు. క్రీడల్లో రాణిస్తేమంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. బాస్కెట్బాల్అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్ నాయుడు, బాస్కెట్ బాల్ శిక్షకులు అన్నేపు రామచందర్, పలువురు బాస్కెట్ బాల్ క్రీడా కారులు కార్యక్రమం లో భాగం అయ్యారు.ఛాంపియన్షిప్ సాధించిన జట్టులను ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అభినందనలు అందజేశారు.

# జీవీఎంసీలో"డయల్ యువర్ మేయర్"కు "జగనన్నకు చెబుదాం"కు 96 వినతులు

## -నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

**విశాఖపట్నం, నవంబరు 27, మేజర్‌న్యూస్:** నిర్ణీత సమయం లో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కారించాలని జివిఎంసి అధికారులకు నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి ఆదేశించారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యలయం లో జరిగిన "డయల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం" (స్పందన) కార్యక్రమములో పాల్గొని ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భముగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్మాత్కంగా చేపడుతున్న "డయిల్ యువర్ మేయర్" 08, "జగనన్నకు చెబుదాం" కార్యక్రమములో 96 ఆర్జీలు స్వీకరించడమైనదని తెలిపారు, అందులో డయిల్ యువర్ మేయర్ కార్యక్రమములో ఇంజినీరింగు విభాగామునకు 02, పట్టణ ప్రణాళిక విభాగమునకు 03, రెవెన్యూ విభాగముకు 01, ప్రజారోగ్య విభాగమునకు 02 మొత్తం 08 కాల్స్ వచ్చాయని తెలిపారు. అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమములో ఒకటవ జోన్ కు 01, రెండవ జోన్ కు 23, మూడువ జోన్ కు 21, నాల్గవ జోన్ కు 07, ఐదవ జోన్ కు 14, ఆరవ జోను కు 15, ఎనిమిదివ జోన్ కు 05, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 10 ఫిర్యాదులు అందాయిని తెలిపారు. అలాగే పరిపాలనా విభాగానికి 03, రెవెన్యూ విభాగముకు 20, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 44, ఇంజినీరింగ్ విభాగమునకు 16, మొక్కల విభాగానికి 03, యుసిడి విభాగానికి 05 ఫిర్యాదులు వచ్చాయని మేయర్ తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన మేయరు సంబంధిత అధికారులు మూడు రోజుల్లో లేదా నిర్ణీత సమయంలో ఆర్జీలను పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించినవి, లేనివీ అనే వివరాలతో తర్వాత వచ్చే వారం డయిల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం కార్యక్రమములో తెలియపరచాలని అధికారులకు మేయరు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు వై. శ్రీనివాసరావు, డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజినీరు రవికుమార్, సిసిపి సురేష్, చీఫ్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, డెప్యూటీ డైరెక్టర్ ఆఫె హార్టికల్చర్ దామోదరావు, ఎగ్జామీనర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు కృష్ణారావు, శ్యాంసన్ రాజు, రామమోహనరావు, కెవిఎన్ రవి, డిపిఓ చంద్రిక, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు డా.కిషోర్, బయోలజిస్ట్ సాంబమూర్తి, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



